

ఉమ్మడి జిల్లాలో అత్యల్ప ఉష్ణోగ్రతలు

జిల్లా	ప్రాంతం	ఉష్ణోగ్రత (డిగ్రీల్లో)
వికారాబాద్	మోమిన్‌పేట్	11.2
రంగారెడ్డి	శేరిలింగంపల్లి	11.6
మేడ్చల్	కొండాపూర్	13.8





వాహనాలను తనిఖీ చేస్తున్న ఆర్టీఏ ఎంవీఐ సాయికృష్ణవేణి

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో రవాణా శాఖ ఆకస్మిక తనిఖీ

శంషాబాద్ రూరల్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో శుక్రవారం రవాణా శాఖ అధికారులు, జీఎంఆర్ రక్షా సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ట్యాక్సీ డ్రైవర్లు పలు అక్రమాలకు పాల్పడుతున్నట్లు గుర్తించి రవాణా శాఖ మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ సాయి కృష్ణవేణి ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. క్యాబ్‌లు, ట్యాక్సీ డ్రైవర్లు కొంత కాలంగా నకిలీ కమర్షియల్ నెంబర్ ప్లేట్ల స్థానంలో నకిలీ ప్రయివేట్ (వైట్ ప్లేట్) నెంబర్లు పెట్టుకుని తిరుగుతున్నట్లు గుర్తించారు. వీటితో పాటు మరి కొందరు ట్యాక్సీ, క్యాబ్ డ్రైవర్లు ప్రభుత్వ వాహనం అని కూడా రాసుకుంటున్నట్లు గుర్తించారు. ఇకముందు ఇలాంటివి పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా తిరిగే వాహనాలకు భారీ జరిమానా విధిస్తామన్నారు. అనంతరం కారు పార్కింగ్‌లో డ్రైవర్లుకు వెహికిల్ ఇన్‌స్పెక్టర్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రవాణా శాఖ, జీఎంఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మరోసారి బాంబు కలకలం

- ఎయిర్‌పోర్ట్‌కు బెదిరింపుల పరంపర
- టెర్మినల్‌ను పేల్చేస్తామని జీఎంఆర్‌కు మెయిల్

శంషాబాద్ రూరల్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపుల పరంపర కొనసాగుతోంది. శుక్రవారం కూడ జీఎంఆర్ ఎయిర్‌పోర్టులోని టెర్మినల్‌ను పేల్చేస్తామని గుర్తు తెలియని వ్యక్తులు జీఎంఆర్‌కు మెయిల్ పంపారు. అప్రమత్తమైన భద్రతా బలగాలు ఎయిర్‌పోర్టులోని అరైవల్, డిపార్చర్, కారు పార్కింగ్, తదితర ప్రాంతాల్లో డాగ్, బాంబు స్క్వాడ్‌లతో తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఎలాంటి పేలుడు పదార్థాలు లేవని స్పష్టం చేశారు. దీంతో జీఎంఆర్ అధికారులు, భద్రతా బలగాలు ఊపిరి పీల్చుకున్నారు. అయితే గత వారంరోజుల్లో ఆరు రోజులు ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపు మెయిల్స్, కాల్స్ వస్తున్నాయి. దీనిపై ప్రభుత్వాలు ఎందుకు స్పందించడం లేదనే విమర్శలు వినిస్తున్నాయి. బాంబు బెదిరింపుల వల్ల విమాన ప్రయాణికులతో పాటు భద్రతా బలగాలు ఉరుకులు పరుగులు పెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా బెదిరింపు మెయిల్స్ పంపిస్తున్నవారిని పట్టుకొని కఠినంగా శిక్షించాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు.



- పల్లెల్లో సైతం భగభగ
- బెంబేలెత్తుతున్న సామాన్యులు
- భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలు

వంటింట్లో మంటలు

సెంచరీ కొడుతున్న కూరగాయ ధరలు

పలు ప్రాంతాల్లో కూరగాయల ధరలు(కిలో రూ.లలో)

కూరగాయ	ధర	కూరగాయ	ధర
బీరకాయ	80-100	పచ్చిమిర్చి	80
చిక్కుడు	80-100	వంకాయ	60-80
దొండకాయ	80-100	దోసకాయ	60-80
బెండకాయ	80-100	టమాట	60-70
బీన్స్	80-100	క్యాబేజీ	50-60
కాకర	80-90	సొరకాయ	40-60
గోకరకాయ	80-90	ఆలుగడ్డ	40-50
క్యాప్సికమ్	80-90	ఉల్లిగడ్డ	25-30

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి)

సాధారణంగా హైదరాబాద్ మహానగరానికి ఆనుకుని ఉన్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో కూరగాయలకు డిమాండ్ ఉంటుంది. నగర ప్రజలకు సరిపడా కూరగాయలు ఎక్కువగా ఉమ్మడి జిల్లా నుంచే సరఫరా అవుతుంటాయి. ఈ కారణంగా కూరగాయలకు డిమాండ్ ఎప్పుడూ ఉంటుంది. అయితే ఇటీవల కురిసిన వర్షాలకు ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు కర్నాటక, మహారాష్ట్రలో కూడా కూరగాయ పంటలు భారీగా దెబ్బతిన్నాయి. దీంతో హైదరాబాద్‌కు ఈ ప్రాంతాల నుంచి డిమాండ్‌కు తగినంత కూరగాయల సరఫరా జరగడం లేదు. ఉమ్మడి రంగారెడ్డిజిల్లాలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. దీంతో సామాన్యుడు కూరగాయలు కొనే పరిస్థితి కనిపించడం లేదు. మార్కెట్లలో పలు కూరగాయల ధరలు ఇప్పటికే కిలో రూ.100 పలుకుతున్నాయి. మిగతావి కూడా కొంచెం అటూ ఇటూ ధరలు పలుకుతుండడంతో జనం బెంబేలెత్తుతున్నారు. చిక్కుడు, బెండకాయ, దొండకాయ, బీర ధరలు కిలో రూ. వంద



మార్కును తాకాయి. హైదరాబాద్ నగరంలో కంటే పల్లెల్లో కొన్ని కూరగాయ ధరలు అధికంగా ఉండడం గమనార్హం. ఉదాహరణకు మేడ్చల్, ఇబ్రహీంపట్నం ప్రాంతాల్లో పలు కూరగాయ ధరలు హైదరాబాద్ నగరంలో కంటే అధికంగా ఉండడం గమనార్హం. ఇక్కడ చిక్కుడు, బీన్స్, వంకాయ, దోసకాయ, బెండకాయ, క్యాప్సికమ్ ధరలు హైదరాబాద్ నగరంలో

మిగతా 7వ పేజీలో...

మహేశ్వరం డీసీపీగా నారాయణరెడ్డి



ఇబ్రహీంపట్నం, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): రాచకొండ పోలీస్ కమిషనరేట్ మహేశ్వరం డీసీపీగా కె.నారాయణరెడ్డిని నియమిస్తూ శుక్రవారం సీఎస్ రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. వికారాబాద్ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్‌గా ఉన్న ఆయన ఇక్కడకు బదిలీపై వచ్చారు. మహేశ్వరం డీసీపీ (నాన్ క్యాడర్)గా ఉన్న డి.సునీతారెడ్డికి ఇటీవలే ఐపీఎస్ హోదా కల్పించారు. ఆమెను వనపర్తి జిల్లా ఎస్పీగా బదిలీ చేశారు.

గ్లోబల్ సమ్మిట్‌కు భారీ బందోబస్తు

రోడ్ మ్యాప్‌ను పరిశీలించిన రాచకొండ సీపీ సుధీర్‌బాబు

కందుకూరు, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): కందుకూరు మండలం మీర్ఖాన్‌పేటలో డిసెంబర్ 8, 9వ తేదీల్లో జరుగనున్న తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్‌కి భారీ బందోబస్త్ ఏర్పాటు చేస్తున్నట్లు రాచకొండ సీపీ సుధీర్ బాబు అన్నారు. శుక్రవారం సాయంత్రం సమ్మిట్ ఏర్పాటు వేదికను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పోలీసు ఉన్నతాధికారులకు సూచనలు చేశారు. సమ్మిట్‌కు వచ్చే అంతర్జాతీయ, జాతీయ స్థాయి పెట్టుబడుదారులు, పారిశ్రామికవేత్తలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండ పకడ్బందీగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్, లాం అండ్ ఆర్డర్ బందోబస్తును దగ్గరుండి పర్యవేక్షించారు. పార్కింగ్ స్థలం, హెలీప్యాడ్, మీటింగ్ ప్రదేశాలు, రోడ్డు మ్యాప్‌ను పరిశీలించారు. ఆయన వెంట మహేశ్వరం డీసీపీ సునీతారెడ్డి, ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజు, కందుకూరు, యాచారం, ఇబ్రహీంపట్నం, హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్, మహేశ్వరం సీఐలు పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు జాగృతి పోరాటం

మార్కెట్ విలువ ప్రకారం పరిహారమివ్వాలి

- భూమి తీసుకున్నారు.. కానీ పరిశ్రమలు రాలేదు
- స్థానిక కంపెనీలో యువతకు ఉద్యోగ అవకాశాలివ్వాలి
- జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్
- ఎలిమినేడు, మహేశ్వరం, కందుకూరులో జాగృతి జనంబాట



కవితకు బతుకమ్మతో స్వాగతం పలుకుతున్న మహిళలు

ఆదిభట్ల /మహేశ్వరం/కందుకూరు, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో ఏరోస్పేస్ కంపెనీ పేరిట ఏడెనిమిదేళ్ల క్రితం సేకరించిన ప్రభుత్వ భూములకు ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం అందజేయాలని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అప్పుడు ఎలిమినేడులో 570 ఎకరాల భూమిని ప్రభుత్వం తీసుకున్నా.. ఇప్పటివరకు పరిశ్రమలు స్థాపించలేదన్నారు. శుక్రవారం ఎలిమినేడు గ్రామంలో కవిత పర్యటించారు. ఈ సందర్భంగా ఆమెకు మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు చేసి మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎలిమినేడు గ్రామంలో సేకరించిన ప్రభుత్వ భూమికి చాలీచాలని నష్టపరిహారం చెల్లించి చేతులు దులుపుకుందని మండిపడ్డారు. ఎలిమినేడు రైతుల సమస్యలు తెలుసుకోవడానికి ఇక్కడికి వస్తే.. వారు రాకుండా స్థానిక నాయకులు బెదిరించినట్లు

మిగతా 8వ పేజీలో...

ప్రభుత్వం హామీలను నెరవేర్చాలి

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పోరాటం ఆపేది లేదని కవిత స్పష్టం చేశారు. శుక్రవారం కందుకూరు మండలం కొత్తూరు గేటు వద్ద ఆ సంఘం మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందుగుల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. అంతకు ముందు కొత్తూరు గేటు ఫార్మా రోడ్డులో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పాండురంగారెడ్డి, నాయకులు బి.భవాని, నరేష్, కె.శ్రీనివాస్, స్వప్న, బండారి లావణ్య, నిష, జగన్, వసంత, రమేష్, పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటమి తప్పదు

- బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్ని జిమ్మిక్కులు చేసినా కాంగ్రెస్ పార్టీ గెలిచే పరిస్థితి లేదని బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని మండల అధ్యక్ష కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ అబద్దపు మాటలకు మోసపోయామని గ్రామీణ ప్రజలు గ్రహించారన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను వంచించిందంటూ ఆయన దుయ్యబట్టారు. నిలదీస్తే తప్పుడు కేసులు బనాయించి ఇబ్బందులు పెడుతున్నారన్నారని ఆరోపించారు. కాళేశ్వరం, ఈ ఫార్ములా, ఫోన్ ట్యాపింగ్ అంటూ రోజుకో కొత్త కథ అల్లి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. కరెంటును ఆగమాగం చేశారని రైతుబంధును రెండు సార్లు ఎగ్గొట్టారని సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వలేదని, సగం మందికి రుణమాఫీ చేయలేదన్నారు. సాగునీటి ప్రాజెక్టులను మూలన పడేశారంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చే వరకు కాంగ్రెస్ పార్టీని వెంటాడుతునే ఉంటామని ఆయన అన్నారు. గ్రామాల వారీగా కార్యకర్తల సమావేశాలు ఏర్పాటుచేసి సర్పంచ్ అభ్యర్థుల ఎంపికపై చర్చించాలని ఆయన నాయకులకు సూచించారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, ప్యాక్స్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు కిషన్‌గౌడ్, చిలుకల బుగ్గరాములు, చీరాల రమేష్, కార్యదర్శులు బాష, బహదూర్ నాయక్, భాస్కర్‌రెడ్డి, భీమ్ యాదవ్ పాల్గొన్నారు.



ముద్విన్ హైస్కూల్‌కు ఫిజిక్స్ టీచర్ కేటాయింపు

- వివరాలు 7లో..

హనుమంతుడిపై అనుచిత వ్యాఖ్యలు..

రాజమౌళిపై ఫిర్యాదు



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న బీజేపీ నాయకులు

కేశంపేట, నవంబర్ 21 (ఆంధ్రజ్యోతి): మహేష్ బాబు హీరోగా నటిస్తున్న వారణాసి టైటిల్ లాంచింగ్ ఈవెంట్‌లో హనుమంతుడిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సినీ దర్శకుడు రాజమౌళిపై కేశంపేట పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం బీజేపీ నాయకులు ఫిర్యాదు చేశారు. వారణాసి టైటిల్ ఈవెంట్‌లో రాజమౌళి హనుమంతుడు అంటే తనకు నమ్మకం లేదంటూ వ్యాఖ్యానించడంపై హిందూ సంఘాలతో పాటు బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. హిందువుల మనోభావాలను, హిందువుల దేవతలను కించపర్చడం మానుకోవాలని హితవు పలికారు. హిందువులను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసిన రాజమౌళిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మల్లుంకర్ శివాజీ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పల్లె అంజయ్య, నర్సింహ్మ, వెంకటేశ్వర్ జీ, మహేష్, శివగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

అనంతపద్మనాభ స్వామి ఆలయ ఆవరణలో

కోనేరుకు శంకుస్థాపన



పూజలు నిర్వహిస్తున్న అనితారెడ్డి

కొత్తూరు, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని వెలిజర్ల అనంతపద్మనాభ స్వామి దేవాలయ ప్రాంగణంలో కోనేరు నిర్మాణానికి శుక్రవారం ఆలయ కమిటీ చైర్‌పర్సన్ బెజవాడ అనితారెడ్డి శంకుస్థాపన చేశారు. రూ.15లక్షలతో కోనేరు నిర్మిస్తున్నామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో మామిడి శ్యాంసుందర్‌రెడ్డి, ఆలయ కమిటీ మాజీ చైర్మెన్ మోహన్‌రెడ్డి, కమిటీ సభ్యులు కుమ్మరి రమేష్, పద్మారెడ్డి, రమేష్, శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి సిదార్థరెడ్డి, ఎర్రోళ్ల జగన్, కమిటీ మాజీ సభ్యులు దామోదర్‌రెడ్డి, దేశాల భీమయ్య, రాజు, బుచ్చిరెడ్డి, మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూరగాయలు, పండ్లతోటల సాగుకు ప్రోత్సాహం

- జిల్లా ఉద్యానవనశాఖ అధికారి సురేశ్



యాచారం, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో కూరగాయలు, పండ్ల తోటల సాగును మరింత పెంచడానికి రైతులను ప్రోత్సహిస్తున్నామని, జిల్లాలో ఉత్పత్తి అయ్యే కూరగాయలకు నగరంలో మంచి డిమాండ్ ఉందని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సురేశ్ తెలిపారు. యాచారం మండలం చౌదర్‌పల్లి, గడ్డమల్లాయాగూడ, మొండిగౌరెల్లి గ్రామాలను కూరగాయల సాగు కోసం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామన్నారు. గత ఏడాది చౌదర్‌పల్లిలో 47ఎకరాలలో కూరగాయల సాగు చేయగా.. ఈ ఏడాది 276 ఎకరాలు, మొండిగౌరెల్లిలో గతేడాది 24 ఎకరాల్లో సాగు కాగా, ఈ ఏడాది 130 ఎకరాలు, గడ్డమల్లాయాగూడలో గత సంవత్సరం 26 ఎకరాల్లో పండించగా.. ఈ ఏడాది 466 ఎకరాలలో కూరగాయల సాగు చేశారన్నారు. జిల్లాలో 4,62,537 మెట్రిక్ టన్నుల కూరగాయలు ఉత్పత్తి అవుతున్నాయన్నారు. ఆయిల్‌పామ్ 3256 ఎకరాలు, 26వేల ఎకరాలలో మామిడి తోటలు ఉన్నాయన్నారు. గత ఏడాది కేంద్ర ప్రభుత్వం కూరగాయలు, పండ్లతోటలు సాగు చేసిన ఎస్సీ, ఎస్టీ రైతులకు రూ.3.30 లక్షలు సాయమందించిందన్నారు. జిల్లాలో కొంత కాలంగా మల్బరీ తోటలు సాగు చేస్తున్నారన్నారు. యాచారం మండలంలోని చౌదర్‌పల్లి, గడ్డమల్లాయాగూడ గ్రామాలలో మల్బరీ సాగులో ఉందన్నారు. ఆయిల్‌పామ్ సాగు చేస్తున్న ఎస్సీ, ఎస్టీ రైతులకు వందశాతం రాయితీపై డ్రిప్ అందిస్తామని తెలిపారు. ఐదు హెక్టార్ల మేర ఆయిల్‌పామ్ సాగు చేస్తున్న రైతులకు వంద శాతం రాయితీ ఉంటుందన్నారు. మల్బరీ సాగు చేసే ఎస్సీ, ఎస్టీ రైతులకు రేరింగ్ షెడ్ నిర్మాణం కోసం గతేడాది రూ.2.25లక్షల సాయమందించామన్నారు. వర్షాధార కూరగాయల అభివృద్ధి పథకం కింద రైతులకు ఉచితంగా రూ.10వేల ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. ఇందుకోసం కోళ్లు, మేకలు, గొర్రెలు, పాడిపశువులు ఉన్నట్లు మండల పశుసంవర్ధక శాఖ అధికారి నుంచి ధ్రువీకరణ పత్రం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. వర్మీ కంపోస్ట్ బెడ్‌ల నిర్మాణంతో పాటు ప్లాస్టిక్ బుట్టలు అందించడానికి రూ.10వేల సాయమందుతుందన్నారు. తేనెటీగల పెంపకం కోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు. పత్తికి బదులుగా కూరగాయలు, పండ్లతోటల సాగు చేసి ఆర్థిక ఇబ్బందులను అధిగమించాలని ఆయన రైతులను కోరారు.

‘సీఎంఆర్’పై మిల్లర్ల వెనుకంజ!

21 మిల్లర్లకు అర్హత ఉన్నా ముందుకురాని వైనం

తాండూరు, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ రంగ సంస్థలు రైతుల నుంచి ధాన్యం సేకరించి వాటిని బియ్యంగా మార్చేందుకు సివిల్ సప్లయి శాఖ మిల్లులకు కేటాయించే వడ్లపై మిల్లర్ల నుంచి ఇంకా స్పష్టత రాలేదు. మిల్లర్లు ధాన్యాన్ని సీఎంఆర్‌గా మార్చేందుకు కేటాయించిన వడ్లపై 10 శాతం సివిల్ సప్లయి శాఖకు డిపాజిట్ చూపాల్సి ఉంటుంది. దీనిపై మిల్లర్లు వెనుకంజ వేస్తున్నారు. ధాన్యాన్ని కేటాయించేందుకు జిల్లాలో 21 మిల్లులను గుర్తించగా కేవలం కోడంగల్‌కు చెందిన కొత్తగా ఏర్పాటు చేసిన ఒక రైస్‌మిల్ మాత్రమే బియ్యాన్ని రైస్‌గా ఆడించేందుకు ముందుకు వచ్చింది. అనేక మంది మిల్లర్లు సివిల్ సప్లయి శాఖతో అగ్రిమెంట్ చేసుకునేందుకు జాప్యం చేస్తున్నారు. సివిల్ సప్లయి శాఖ సైతం మిల్లర్లు ధాన్యాన్ని తప్పక తీసుకొని సీఎంఆర్ అందించాలని ఆదేశాలు ఇచ్చింది. గతంలో డిఫాల్టర్‌గా ఉన్న రైస్‌మిల్‌లకు ఈసారి ధాన్యాన్ని కేటాయించొద్దని నిర్ణయం తీసుకున్నారు.



డిఫాల్టర్ అయిన తాండూరులోని కృష్ణసాయి రైస్ మిల్

ప్రభుత్వానికి చేరిన 90 శాతం బియ్యం

గత యాసంగికి సంబంధించి ధాన్యం తీసుకున్న మిల్లర్లు 90 శాతం వరకు బియ్యాన్ని సివిల్ సప్లయి శాఖకు అందించారు. వానాకాలానికి సంబంధించి కేటాయించిన ధాన్యం మిల్లర్ల వద్ద ఇంకా నిల్వులు ఉన్నాయి. ఇప్పటికే నిల్వలు ఉండగా మళ్లీ వడ్లను కేటాయిస్తుండడంతో ఎక్కడ నిల్వ చేయాలని మిల్లర్లు ఆందోళన చెందుతున్నారు. ధాన్యాన్ని సీఎంఆర్‌గా మార్చే క్రమంలో నూకలు కలుపకుండా చూసుకోవాల్సిన బాధ్యత టెక్నీషియన్లు చూసుకోవాలి. అయితే గతంలో డీలర్ల ద్వారా ప్రజలకు పంపిణీ చేసిన సన్న బియ్యంలో అధికంగా నూకలు ఉన్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వానికి సీఎంఆర్ అందించే సమయంలోనే మిల్లర్లు నూకలు కలిపారని ఆరోపణలు వచ్చాయి. ఇప్పటికైనా బియ్యాన్ని పరీక్షించి సర్టిపై చేసిన తర్వాతే తీసుకోవాల్సిన అవసరం ఉంది.


సుతారిగూడ చెరువును పరిశీలిస్తున్న హైడ్రా అధికారులు

కాలుష్య జలాలపై హైడ్రా నజర్

మేడ్చల్ టౌన్, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): కండ్లకోయ, సుతారిగూడ చెరువులను శుక్రవారం హైడ్రా అధికారులు పరిశీలించారు. చెరువుల్లో నీటి శాంపిల్స్‌ను సేకరించి టెస్టింగ్‌కు పంపించారు. ఈ సందర్భంగా హైడ్రా అధికారులు అర్చన, శ్రీవల్లి మాట్లాడుతూ సీఎంఆర్ యాజమాన్యం, సీఎంఆర్ హాస్పిటల్స్‌తోపాటు ప్రైవేటు హాస్టల్స్ సంజన అపార్టుమెంట్ వంటి సంస్థల నుంచి వ్యర్థాలు చెరువుల్లో కలిసి నీరు కలుషితం అవుతుందన్నారు. ల్యాబ్‌లో నీటి పరీక్షల అనంతరం వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం బ్యాంక్ ఛైర్మన్ రణధీర్‌రెడ్డి, నాయకులు మల్లేష్, చింతల భాస్కర్, తలారి వెంకటేష్, చింతల హరిబాబు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.


మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): స్వయం సహాయక సంఘాల్లోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పరిగిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏడు మండలాలకు చెందిన డ్వాక్రా మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళల ఆర్థిక సాధికారికతతోనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో సిరిసిల్ల చేనేత కార్మికులతో ప్రత్యేకంగా చీరలు తయారు చేయించామని తెలిపారు. స్వర్గీయ ఇందిరాగాంధీ సాహసోపేత నిర్ణయాలతో దేశంలోని పేదలందరికీ న్యాయం జరిగిందని చెప్పారు. ఇందిరమ్మ సేవలకు స్ఫూర్తిగా పూడూరులో సోనియాగాంధీ, రాజీవ్‌గాంధీనగర్ పేరుతో కాలనీలు నిర్మిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ అదనపు పీడీ నర్సింహులు, డీపీఎం నర్సింహులు, పరిగి, కులకచర్ల, మార్కెట్ కమిటీల ఛైర్మన్లు పరశురాంరెడ్డి, అంజనేయులు, ఆత్మ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్దాంతి పార్థసారథి, తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్ల తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి


డీఆర్వో సంగీతకు వినతిపత్రం అందజేస్తున్న జేఏసీ నాయకులు

ఇబ్రహీంపట్నం, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల్లో బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు అమలుచేసిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ బీసీ సంఘాల జేఏసీ కన్వీనర్ మల్లేష్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, డీపీవో సురేష్‌మోహన్‌లకు వినతిపత్రం అందించారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలన్నారు. జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఆయనవెంట జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు ఎ.సత్తయ్య, కురుమ సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు తదితరులున్నారు.

ఫార్మాసిటీ భూముల్లో బోర్డుల ఏర్పాటు



యాచారం, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ కోసం గతంలో ప్రభుత్వం సేకరించిన భూముల్లో రెండు రోజులుగా టీజీఐఐసీ అధికారులు భూమి హద్దుల పక్కన బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. మూడు నెలల క్రితం టీజీఐఐసీ, రెవెన్యూ అధికారులు ఫార్మాసిటీ కోసం సేకరించిన భూములను సర్వే నంబర్ల వారీగా సర్వే చేసి భూమి చుట్టూ ఫెన్సింగ్ వేసి బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. కాగా, ఒక్కో కంపెనీకి సుమారు వెయ్యి ఎకరాలు కేటాయించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే జపాన్‌కు చెందిన మారుబేనీ కంపెనీకి కుర్మిద్ద, మీర్‌ఖాన్‌పేట గ్రామాల మధ్య వెయ్యి ఎకరాలు కేటాయించడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. ఈ మేరకు హద్దులు కూడా ఏర్పాటు చేశారు.

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా హృదయ్‌కుమార్

శామీర్‌పేట, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): బీజేపీ మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడిగా శామీర్‌పేట మండలం అలియాబాద్‌కు చెందిన వంగరి హృదయ్‌కుమార్ నియమితులయ్యారు. ఆయన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియామకం కావడం ఇది రెండోసారి. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ఉత్తర్వులు జారీ చేసినట్లు శుక్రవారం బీజేపీ జిల్లా రూరల్ అధ్యక్షుడు బుద్ది శ్రీనివాస్ తెలిపారు. బీజేపీ జిల్లా రూరల్ నూతన కార్యదర్శిగా విలాసాగరం సుదర్శన్‌ను నియమించినట్లు పేర్కొన్నారు. తనను జిల్లా ఉపాధ్యక్షుడి బాధ్యతలు అప్పగించినందుకు హృదయ్ కుమార్ పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు.

మన్నెగూడలో షూటింగ్ సందడి


మన్నెగూడ బస్టాండ్‌లో వెబ్ సిరీస్ షూటింగ్

పూడూరు, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని మన్నెగూడ బస్టాండ్‌లో షూటింగ్ సందడి నెలకొంది. విక్రం ఆన్ డ్యూటీ పేరుతో నిర్మిస్తున్న వెబ్ సిరీస్ షూటింగ్ శుక్రవారం మన్నెగూడ బస్టాండ్‌లో తీశారు. ఈ సినిమాలో నటీనటులు నిఖిల్, గాయత్రిపై మన్నెగూడ బస్టాండ్‌లో కొన్ని సన్నివేశాలను చిత్రీకరించారు. ఈ చిత్రానికి డైరెక్టర్ విక్రమ్, నిర్మాత అనిల్ ఉన్నారు. ఈ షూటింగ్‌తో బస్టాండ్ ఆవరణలో సందడి నెలకొంది.

పరిహారం కాదు.. పరివర్తన తేవాలి

మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు

షాద్‌నగర్ అర్బన్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): పరువు హత్య కేసుల్లో ప్రభుత్వం పరిహారం ప్రకటించి చేతులు దులుపుకోవడం కాదని, ప్రజల్లో పరివర్తన వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు అన్నారు. షాద్‌నగర్‌లో శుక్రవారం మాట్లాడుతూ ఫరూఖ్‌నగర్ మండలంలోని ఎల్లంపల్లి గ్రామానికి చెందిన ఎర్ర చంద్రశేఖర్ పరువు హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. ఎర్ర చంద్రశేఖర్‌ను హత్యచేసిన కాగుల వెంకటేష్‌ను శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పరువు హత్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలి

చేవెళ్ల, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం నిర్వహించనున్న రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని గీత పనివారల సంఘం జిల్లా నాయకుడు మల్గాని సుధాకర్‌గౌడ్ శుక్రవారం ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈనెల 22న ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని బషీరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ రాష్ట్ర సదస్సుకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం అధ్యక్షుడు మొమ్మగాని ప్రభాకర్‌లతోపాటు ఇతర నాయకులు హాజరవుతారని తెలిపారు. జిల్లాలోని గీత పనివారల సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



కేటీఆర్‌తో జైపాల్‌యాదవ్, జీఎల్ఎన్ రెడ్డి, దశరథ్‌నాయక్

కేటీఆర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే

కడ్తాల్, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను శుక్రవారం కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్‌నాయక్, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేయాలని కేటీఆర్ సూచించినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా వ్యతిరేక విధానాలు, కక్ష సాధింపు చర్యలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చినట్లు చెప్పారు.

ఉచిత బస్సుతో నెలకు రూ.4 వేలు ఆదా

» మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ మహేశ్వరం ఇన్‌చార్జి కేఎల్లార్



ప్రయాణికురాలితో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్

మహేశ్వరం, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఒక్కో మహిళకు నెలకు రూ.3 వేల నుంచి 4 వేల వరకు ఆదా అవుతున్నాయని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ మహేశ్వరం ఇన్‌చార్జి కేఎల్లార్ అన్నారు. శుక్రవారం మహేశ్వరం పట్టణ కేంద్రంలో మహేశ్వరం డిపోకు చెందిన ఓ బస్సులో ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా ఉచిత ప్రయాణంపై మహిళలతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో పేదల కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, కాకి ఈశ్వర్, రాజునాయక్, నడికూడ శివ, శ్రీనివాస్‌రెడ్డి, లాజర్, సుబాష్ పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు కార్డెన్ సెర్చ్

» శంషాబాద్ డీసీపీ రాజేశ్



మాట్లాడుతున్న డీసీపీ రాజేశ్

షాద్‌నగర్‌రూరల్, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): నేరాల నియంత్రణకు కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నామని శంషాబాద్ డీసీపీ రాజేశ్ అన్నారు. శుక్రవారం రాత్రి ఫరూఖ్‌నగర్‌లో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ధ్రువపత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ప్రతిఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శివారు ప్రాంతాలు, లాడ్జీలపై ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు. తనిఖీల్లో సరైన పత్రాలు లేని 30 వాహనాలను సీజ్ చేశారు. శంషాబాద్ అడిషనల్ డీసీపీ పూర్ణచందర్, షాద్‌నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ, ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్, 250 మంది పోలీసులు పాల్గొన్నారు.

దేశభక్తిని పెంపొందించుకోవాలి



ఆరుట్ల ప్రభుత్వ పాఠశాలలో గేయం ఆలపిస్తున్న విద్యార్థులు

మంచాల/కేశంపేట, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్కరు దేశభక్తిని పెంపొందించుకోవాలని బీజేపీ జిల్లా నాయకుడు పాండాల జంగయ్య పిలుపునిచ్చారు. వందేమాతర గేయరచన 150 వసంతాలను పురస్కరించుకున్న సందర్భంగా ఆరుట్ల ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులతో కలిసి వందేమాతరం గేయాన్ని ఆలపించారు. పీఏసీఎస్ డైరెక్టర్ కొంగర జనార్దన్‌రెడ్డి, మెండు వెంకట్‌రెడ్డి, కొంగర సత్తిరెడ్డి, పెద్దిరెడ్డి యాదగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే వందేమాతర గేయం దేశాన్ని ఐక్యతపరుస్తుందని వందేమాతరం కేశంపేట మండల కన్వీనర్ యుగంధర్ అన్నారు. కొండారెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి వందేమాతర గేయాన్ని ఆలపించారు. ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హాజరయ్యారు. మాజీ వైస్ ఎంపీపీ నర్సింహ యాదవ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు మహేష్, జిల్లా సాంస్కృతిక శాఖ కో-కన్వీనర్ నరేందర్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



క్రీడాకారులను అభినందిస్తున్న రవీందర్

కొత్తూరు, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని మున్సిపల్ వైస్ చైర్మన్ డోలీ రవీందర్ అన్నారు. కొత్తూరు మండలం ఇనుముల్‌నర్వలో ఐదు రోజులపాటు మైక్రోసాఫ్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పోర్ట్‌మీట్‌లో భాగంగా గెలుపొందిన క్రీడాకారులకు శుక్రవారం బహుమతులు అందజేశారు. వాలీబాల్ పోటీలో విజేతలుగా నిలిచిన స్టేషన్ తిమ్మాపూర్ గ్రామానికి చెందిన క్రీడాకారులకు కొత్తూరు ఎంపీడీవో అరుంధతి బహుమతులు ప్రదానం చేశారు.

గౌచ్చిబౌలి టూ చేవెళ్ల

మెట్రో బస్ సర్వీస్ ప్రారంభం

చేవెళ్ల, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి నుంచి చేవెళ్ల వరకు నూతనంగా ఆర్టీసీ బస్ సర్వీసును ప్రారంభించినట్లు మెహిదీపట్నం డీఎం బి.మూర్తి తెలిపారు. చేవెళ్ల ప్రాంత ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థుల కోరిక మేరకు ఆర్టీసీ స్పందించి శుక్రవారం గచ్చిబౌలి నుంచి చేవెళ్ల వరకు బస్ సర్వీస్‌ను ప్రారంభించారు. డీఎం మాట్లాడుతూ టీజీఆర్టీసీ హైదరాబాద్ సిటీ రీజినల్ మేనేజర్ సుధా పరిమళ ఆదేశాల మేరకు మెహిదీపట్నం డిపో ఆధ్వర్యంలో మెట్రో డీలక్స్ సర్వీస్‌లను గచ్చిబౌలి నుంచి చేవెళ్ల వరకు నూతనంగా ప్రారంభించినట్లు చెప్పారు. రూట్ నంబర్ 593/316 మెట్రో బస్సు చేవెళ్ల, మొయినాబాద్, అప్పా జంక్షన్, నార్సింగ్ జంక్షన్ ద్వారా ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు ద్వారా నేరుగా గచ్చిబౌలి వరకు బస్సులు నడుస్తాయన్నారు. చేవెళ్ల నుంచి ఉదయం 7.45గంటలకు ఒక ట్రిప్పు, సాయంత్రం 4.05గంటలకు మరో ట్రిప్పు ఉంటుందని తెలిపారు. అలాగే గచ్చిబౌలి నుంచి ఉదయం 9.05 గంటలకు, అలాగే సాయంత్రం 5.25 గంటలకు బస్సు ఉంటుందన్నారు. ప్రయాణికుల సంఖ్య పెరిగితే ట్రిప్పుల సంఖ్య కూడా పెంచుతామని తెలిపారు.

వంటింట్లో మంటలు

(ఐదో పేజీ తరువాయి)

కంటే అధికంగా ఉన్నాయి. ఇదిలా ఉంటే రైతుబజార్లలో కూడా ధరలు అధికంగా ఉన్నాయి. ఇక్కడ బయట మార్కెట్ కంటే కొంత తక్కువ ఉన్నట్లు బోర్డుల్లో చూపుతున్నారు. కానీ అక్కడకు వెళ్లిన తరువాత గ్రేడింగ్ పద్ధతిలోనే కూరగాయల విక్రయాలు జరుగుతున్నాయి. నాణ్యమైన కూరగాయలు ఇక్కడ బహిరంగ మార్కెట్ ధరలకు కొంచెం అటూ ఇటూగా అమ్ముతున్నారు. నాసిరకం కూరగాయలు మాత్రం కొంత తక్కువ ధరకు ఇస్తున్నారు.

ఏటా తగ్గుతున్న కూరగాయల సాగు

ఇదిలా ఉంటే శరవేగంగా జరుగుతున్న పట్టణీకరణ కారణంగా ఉమ్మడి జిల్లాలో ఉద్యాన పంటల సాగు గణనీయంగా తగ్గిపోయింది. గతంలో హైదరాబాద్ మహానగరానికి అవసరమైన కూరగాయలను అధిక శాతం సమకూర్చే ఉమ్మడి రంగారెడ్డిజిల్లాలో కూరగాయల సాగు తగ్గిపోయింది. గడిచిన అయిదేళ్లలో దాదాపు 40వేల ఎకరాల్లో కూరగాయ పంటలు సాగు తగ్గడం గమనార్హం. గత రెండు దశాబ్దాలుగా నగర శివార్లలో ఉద్యాన పంటలు సాగు చేసే భూములన్నీ కూడా రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మారిపోతున్నాయి. దీనికి తోడు కూరగాయలు పండించే రైతులకు సరైన ప్రోత్సాహకం లభించడం లేదు. ఇక్కడ కూరగాయ రైతులు తాము పండించిన పంటను హైదరాబాద్‌లోని వివిధ మార్కెట్లకు, రైతు బజార్లకు తరలిస్తుంటారు. అయితే ఇటీవల కొన్ని ప్రాంతాలకు బస్సు సౌకర్యాలు కూడా నిలిచిపోవడంతో ఇబ్బందులు పడుతున్న రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గుచూపుతున్నారు. ఈ కారణంగా కూరగాయ పంటల సాగు గణనీయంగా పడిపోయింది. ఉమ్మడి జిల్లాలో ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, కందుకూరు, మహేశ్వరం, కడ్తాల్, శంషాబాద్, షాద్‌నగర్, కొత్తూరు, నందిగామ, మొయినాబాద్, చేవెళ్ల, మర్పల్లి, పరిగి, శంకరపల్లి, మేడ్చల్, శామీర్‌పేట, కీసర తదితర ప్రాంతాల రైతులు ఎక్కువగా కూరగాయ పంటలు సాగు చేస్తున్నారు. ఇదిలాఉంటే రంగారెడ్డి జిల్లాలో ఏటా మూడు లక్షల టన్నుల కూరగాయ దిగుబడులు వస్తున్నాయి. ఇందులో 30శాతం జిల్లా అవసరాలకు వినియోగిస్తుండగా మిగతా 70శాతం నగర, శివార్లలోని మార్కెట్లకు తరలిస్తుంటారు.

రైతుల సంక్షేమానికి సాహసోపేత నిర్ణయాలు

» ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



కడ్తాల్‌లో లక్పతి నాయక్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

తలకొండపల్లి, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమం, ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ యాట గీతనర్సింహ, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవ రెడ్డితో కలిసి ప్రారంభించారు. రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందొద్దన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈవో ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు నయిమ్, శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్లు మిట్టపల్లి అంజయ్య, వెంకట్ రెడ్డి, శ్యామ్‌సుందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, మాజీ సర్పంచ్ శ్యామ్‌సుందర్ రెడ్డి, పీసీసీ కిసాన్ సెల్ కార్యదర్శి మోహన్ రెడ్డి, నాయకులు కృష్ణ, ఇమ్రాన్‌బాబా, డేవిడ్, యాదయ్య పాల్గొన్నారు.

పరిహారం అందేలా చూస్తా..

కడ్తాల్: గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు కారణంగా భూములు కోల్పోతున్న మండలంలోని ఎక్వాయిపల్లి, మత్రిపల్లి, ముద్విన్, ఆమనగల్లు మండలం కోనాపూర్ గ్రామాల రైతులు కడ్తాలలో ఎమ్మెల్యేను కలిశారు. గ్రీన్ ఫీల్డ్ రోడ్డు సర్వేను నిలిపివేయించాలని, కొంగరకలాన్ మాదిరిగా ఎకరాకు రూ.కోటి పరిహారం అందించాలని, లేదా ఇతర చోట్ల భూమికి భూమి కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్ల రవికాంత్ గౌడ్, ఏఎంసీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, భూ నిర్వాసితులు జోగు వీరయ్య, కరుణాకర్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, సుమన్, నారాయణ, పాండు రంగారెడ్డి, జెన్నయ్య, శంకరయ్య, పాండు, మల్లయ్య, హరీశ్, రమేశ్ ఉన్నారు.

బీటీ రోడ్డు పనులు..

కడ్తాల నుంచి వంపుగూడ, చల్లంపల్లి మీదుగా సాలార్‌పూర్ వరకు చేపట్టిన బీటీ రోడ్డు విస్తరణ పనులను కడ్తాల్ - తలకొండపల్లి రోడ్డులో చల్లంపల్లి గేటు వద్ద ఎమ్మెల్యే కసిరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ చైర్‌పర్సన్ యాట గీతనర్సింహ, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీచ్యనాయక్, నాయకులు యాట నర్సింహ, నరేందర్, సురేందర్‌రెడ్డి, అశోక్, గణేశ్, జవహర్‌లాల్, చందోజీ, ఇమ్రాన్‌బాబా, జహంగీర్‌అలీ, పర్వతాలు, పాల్గొన్నారు.

లక్పతి నాయక్‌కు సన్మానం

సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి లక్పతి నాయక్‌ను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఘనంగా సత్కరించారు. గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడికి ఆలిండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమానికి మండల గిరిజన నేతలతో కలిసి లక్పతి నాయక్ హాజరయ్యారు. కడ్తాలకు చేరుకున్న లక్పతి నాయక్‌ను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్ల రవికాంత్ గౌడ్, చందోజీ, సుమన్, ఇమ్రాన్ బాబా, రాజేందర్, యాదయ్య ఉన్నారు.

రైతు సేవా కేంద్రం ప్రారంభం

తలకొండపల్లి: మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో హాకా రైతు సేవా కేంద్రాన్ని పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఆయిల్ అంజయ్య, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు. కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సింగిల్ విండో చైర్మన్ కేశవరెడ్డి, డైరెక్టర్ అంజయ్యగుప్త, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి భగవాన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసమూర్తి, నాయకులు అశోక్‌గుప్త, వెంకట్‌రెడ్డి, డేవిడ్, ఎండీ. ఆరీఫ్, కృష్ణగౌడ్, తిరుపతిరెడ్డి, శ్రీశైలం, రమేశ్, జగదీశ్వర్‌రెడ్డి, అబ్బాస్, విష్ణు, రవికుమార్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, మహేశ్ ఉన్నారు.

పతకాలు ఉన్నత సేవకు నిదర్శనం

» వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి



పతకాలు అందజేస్తున్న ఎస్పీ నారాయణరెడ్డి

వికారాబాద్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): పోలీస్ శాఖలో పతకాలు సాధించడం అనేది కేవలం వ్యక్తిగత గౌరవం మాత్రమే కాదని, అది వారు చేసిన అత్యుత్తమ సేవకు, నిబద్ధతకు నిదర్శనమని ఎస్పీ నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో జిల్లా పోలీస్ శాఖలో అత్యుత్తమ సేవలు అందించిన ఏడుగురు పోలీసు అధికారులు, సిబ్బందిని ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ప్రకటించిన రాష్ట్ర స్థాయి పోలీస్ సేవా పతకాలను అందజేశారు. హెచ్‌సీ.ఆర్ భీమ్ రెడ్డి అతి ఉత్కృష్ట సేవా పతకం, పీ.సీ చాకలి సురేష్ ఉత్కృష్ట సేవా పతకం, ఎస్ఐ ఏ.రమేష్, ఏఆర్ ఎస్ఐ ఏ.రషీద్, ఏఆర్ ఎస్ఐ జీ.బిచ్చప్ప, ఏఆర్ఎస్ఐ లక్ష్మణ్, హెచ్‌సీ టి.రాములుకు సేవా పతకాలను అందించారు. పతకాలు అందుకున్న అధికారులను ఎస్పీ అభినందించారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

ప్రజలకు పోలీస్ అధికారులు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని ఎస్పీ నారాయణరెడ్డి అన్నారు. ఎస్పీ కార్యాలయంలో జిల్లా పోలీసులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఇప్పటివరకు నమోదైన కేసుల వివరాలు, దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేసుల పరిష్కారంలో జాప్యం జరగకుండా చూడాలని ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రాములునాయక్, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, తాండూరు డీఎస్పీ యాదయ్య, డీసీఆర్‌బీ డీఎస్పీ జానయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు.. కారు ఢీ

బీజాపూర్ హైవేపై తప్పిన పెను ప్రమాదం



ప్రమాదానికి గురైన ఆర్టీసీ బస్

చేవెళ్ల, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ - బీజాపూర్ జాతీయ రహదారిపై పెను ప్రమాదం తప్పింది. చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని దామరిగిద్ద స్టేజీ వద్ద శుక్రవారం ఉదయం ఆర్టీసీ బస్, కారు ఎదురెదురుగా వచ్చి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ డిపోనకు చెందిన ఆర్టీసీ బస్ హైదరాబాద్ నుంచి చేవెళ్ల మీదుగా వికారాబాద్ వెళ్తుంది. అదే సమయంలో వికారాబాద్ నుంచి హైదరాబాద్ వస్తున్న కారు చేవెళ్ల మండల పరిధిలోని దామరిగిద్ద స్టేజీ వద్దకు రాగానే రెండు వాహనాలు ఎదురు ఎదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఎవ్వరికి ఎలాంటి గాయాలు కాలేదు. కారు రోడ్డు పక్కకు దుసుకోపోయింది. ఆర్టీసీ బస్సులో ఉన్న ప్రయాణికులు భయందోళనకు గురయ్యారు. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.



నిర్వాహకులతో మాట్లాడుతున్న లింగ్యానాయక్

రైతులు దళారులను నమ్మొద్దు

» అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

దోమ, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): రైతులు ధాన్యం విక్రయాల్లో దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ కోరారు. శుక్రవారం దోమ మండల కేంద్రంతో పాటు రాకొండ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. రైతులు కేంద్రాలకు తీసుకువచ్చే ధాన్యాన్ని నిర్వాహకులు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు చేయాలని సూచించారు. తూకం, తరుగు పేరుతో ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయనతో పాటు తహసీల్దార్ గోవిందమ్మ, రైతులు ఉన్నారు.



కలెక్టరేట్ వద్ద వీఆర్ఏల ధర్నా

వికారాబాద్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): గతంలో వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సంబంధిత జీవోలను వెంటనే అమల్లోకి తేవాలని వీఆర్ఏ సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం వికారాబాద్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. చనిపోయిన వీఆర్ఏ కుటుంబాలకు ప్రమాదబీమా, ఇన్సూరెన్స్ ప్రయోజనాలు కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న పీఎఫ్, డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న వీఆర్ఏ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని కలెక్టరేట్‌లో వినతి పత్రం అందించారు. సమస్యలు పరిష్కరించపోతే సీఎం ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు మహిపాల్, కోశాధికారి చంద్రయ్య, వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్, కార్యదర్శి జనార్దన్, నాయకులు రాజు, సంగమేశ్, రమేష్, గోపాల్, నర్సిములు, అనంతయ్య, మోహన్, సూర్యనారాయణ, హన్మంతు, అశోక్, శివ పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న సంస్థ ప్రతినిధులు

కీసరగుట్ట గురుకులం అభివృద్ధికి రూ.కోటి

కీసర, నవంబరు21(ఆంధ్రజ్యోతి): కీసరగుట్ట గురుకుల పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని ఎపిరోక్ విద్య సహయోగ్ సంస్థ జనరల్ మేనేజర్ బాల సుబ్రమణియన్ అన్నారు. సీఎస్ఆర్‌లో భాగంగా గురుకుల పాఠశాల అభివృద్ధికి కంపెనీ ఆధ్వర్యంలో శుక్రవారం పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. విద్య, పర్యావరణం, సమాజాభివృద్ధికి ఎపిరోక్ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. రూ.కోటితో గురుకుల పాఠశాలలో హాస్టల్ నిర్మాణం, పునరుద్ధరణ పనులు, పాఠశాల భవనాల మరమ్మతులు, తరగతి గదుల ఆధునీకరణ, సృజనాత్మక, ఇంటరాక్టివ్ లెర్నింగ్ వాతావరణం, శుద్ధి చేసిన తాగునీటి సదుపాయం, నిరంతర విద్యుత్ సరఫరా కోసం సోలార్ ప్లాంట్, పరిశుభ్రతకు అనుగుణంగా శానిటేషన్ సదుపాయం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీని విమర్శించే స్థాయి కవితకు లేదు



సమావేశంలో మాట్లాడుతున్న పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

కేశంపేట, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): బీజేపీని విమర్శించే స్థాయి కల్వకుంట్ల కవితకు లేదని, ట్రిపుల్ ఆర్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులిస్తుంటే జీర్ణించుకోలేకపోతోందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. కేశంపేట మండల కేంద్రంలోని ఓ గార్డెన్‌లో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశ అభివృద్ధి కోసం అన్ని రాష్ట్రాలతో కలిసి బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. నాయకులు కేశంపేట మాజీ వైస్ ఎంపీపీ వసుల నర్సింహ యాదవ్, మండల మాజీ అధ్యక్షుడు పల్లె అంజయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యుడు మహేష్, మండల ఉపాధ్యక్షుడు నర్సింహ, జిల్లా సాంస్కృతిక శాఖ కో-కన్వీనర్ నరేందర్‌రెడ్డి, యువమోర్చ కార్యదర్శి ఉదయ్ కుమార్ గౌడ్, అధికార ప్రతినిధి శివాజీ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జున్‌రెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం


శంకర్‌పల్లి, నంబరు 21(ఆంధ్రజ్యోతి): గుండెపోటుతో శబరిమలలో మృతిచెందిన మల్లికార్జున్‌రెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ అండగా ఉంటుందని చేవెళ్ల నియోజకవర్గం ఇన్‌చార్జి పామెన భీంభరత్ తెలిపారు. శుక్రవారం శంకర్‌పల్లి మండలంలోని బుల్కాపూర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు, అయ్యప్ప భక్తుడు గుంతల మల్లికార్జున్‌రెడ్డి శబరిమలలో మెట్లు ఎక్కుతుండగా గుండెపోటు రావడంతో మరణించారు. ఈమేరకు భీంభరత్ నాయకులతో కలిసి బుల్కాపూర్‌లో మల్లికార్జున్‌రెడ్డి మృతదేహానికి పూలమాలతోపాటు పార్టీ కండువా కప్పి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ మండలాధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, నాయకులు ఉదయ్‌మోహన్‌రెడ్డి, బద్దం కృష్ణారెడ్డి, శ్రీనాథ్‌గౌడ్, ప్రశాంత్‌రెడ్డి, ఇంద్రారెడ్డి ఉన్నారు.

ముద్విన్ హైస్కూల్‌కు ఫిజిక్స్ టీచర్ కేటాయింపు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కడ్తాల్, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): విద్యాశాఖ అధికారులు ఇష్టారాజ్యంగా ఇస్తున్న ఉపాధ్యాయుల డిప్యూటేషన్ల కారణంగా గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన 'ఇష్టారాజ్యంగా డిప్యూటేషన్లు విద్యార్థుల అగచాట్లు' కథనానికి విద్యాశాఖ అధికారులు స్పందించారు. మాడ్గుల మండలం కలకొండ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఫిజిక్స్ టీచర్ పి.రాజుకు ముద్విన్ పాఠశాలకు డిప్యూటేషన్ ఇస్తూ డీఈవో సుశీంద్ర రావు ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం పాఠశాలలో రాజు రిపోర్టింగ్ చేశారు. వర్క్ అడ్జెస్ట్‌మెంట్‌లో భాగంగా ఆయనను ముద్విన్‌కు డిప్యూటేషన్ ఇస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మూడు నెలలుగా పాఠశాలలో ఫిజిక్స్ టీచర్ లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతూ వస్తున్నారు. ఫిజిక్స్ టీచర్‌ను నియమించాలని పాఠశాల విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి చొరవ, స్థానికుల ఒత్తిడితో విద్యాశాఖ అధికారులు ఫిజిక్స్ టీచర్‌ను నియమించినట్లు సమాచారం. కాగా ఉపాధ్యాయురాలు ప్రవీణ డిప్యూటేషన్ రద్దు చేసినా తిరిగి పాఠశాలకు రాకపోవడం విమర్శలకు తావిస్తుంది.

పాత భవనం కూల్చివేతకు అధికారుల చర్యలు



కులకచర్ల బాలుర ఉన్నత పాఠశాల పాత భవనం

కులకచర్ల, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): కులకచర్ల బాలుర ఉన్నత పాఠశాల పాత భవనం కూల్చివేతకు అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిసింది. పాత భవనం శిథిలావస్థకు చేరడంతో కొత్తగా నిర్మించిన గదుల్లో తరగతులు నిర్వహిస్తున్నారు. పాత భవనంలో తరగతులు నిర్వహించకపోవడంతో రాత్రి సమయంలో మందు బాబులకు అడ్డాగా, విష సర్పాలకు నిలయంగా మారింది. పలుసార్లు ఆంధ్రజ్యోతి కథనాలు ప్రచురించింది. వారం క్రితం పాఠశాలకు వచ్చిన జిల్లా విద్యాధికారి రేణుకాదేవి దృష్టికి ఉపాధ్యాయులు తీసుకెళ్లారు. భవనాన్ని పరిశీలించి పంచాయతీరాజ్ శాఖ అధికారులతో మాట్లాడారు. భవనాన్ని పరిశీలించి కూల్చివేతకు అనుమతులు ఇవ్వాలని కోరారు. పీఆర్ అధికారులు పరిశీలించి అనుమతులు ఇవ్వగానే భవనాన్ని కూల్చి వేయనున్నారు.



నిస్సహాయ స్థితిలో గుర్తు తెలియని వ్యక్తి

చలికి వణుకుతూ.. ఆరోగ్యం క్షీణిస్తూ..

- 20 రోజులుగా ఆమనగల్లులో ఒకేచోట ఉంటున్న గుర్తుతెలియని అభాగ్యుడు
- ఆహారం అందిస్తున్న చుట్టుపక్కల వారు
- మున్సిపాలిటీ అధికారులు చొరవ తీసుకోవాలని కోరుతున్న స్థానికులు

ఆమనగల్లు, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లు పట్టణంలోని విద్యానగర్ కాలనీలో ప్రభుత్వ ఆసుపత్రి వెనుక నివాస గృహాల మధ్య ఓ వ్యక్తి నిస్సహాయ స్థితిలో పడి ఉన్నాడు. మతి స్థిమితం సరిగా లేని వ్యక్తి గత 20 రోజులుగా ఓ గేటు వద్ద చలికి వణుకుతూ కాలం వెల్లదీస్తున్నాడు. చుట్టుపక్కల వారు ఆహారం అందిస్తూ మానవత్వం చాటుకుంటున్నారు. రోజురోజుకూ అతడి ఆరోగ్యం క్షీణిస్తూ ఎముకల గూడుగా మారుతున్నాడు. మున్సిపాలిటీ దృష్టికి తీసుకుపోయినా ఎవరూ స్పందించడం లేదని కాలనీవాసులు వాపోతున్నారు. అనాథ, వృద్ధాశ్రమానికి తరలించాలని స్థానికులు కోరుతున్నారు. మరోరెండు మూడు రోజులు అక్కడే ఉంటే ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని చుట్టుపక్కల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

'ఇందిరమ్మ'తో సొంతింటి కల సాకారం

- చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య



షాబాద్ : చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే యాదయ్య, మధుసూదన్ రెడ్డి

శంకర్‌పల్లి, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతంటి కల నెరవేరిందని, సీఎం రేవంత్‌రెడ్డి అందుకోసం కృషి చేస్తున్నారని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శుక్రవారం శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో మీనా, శ్రీశైలం దంపతులు నూతనంగా నిర్మించిన ఇంటిని ఎమ్మెల్యే లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యోగేష్, మేనేజర్ అంజన్‌కుమార్, తదితరులున్నారు.

షాబాద్ : పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామాల్లో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సీఎం రేవంత్‌రెడ్డి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి వారి కళ్లలో ఆనందం చూశాడని, కాంగ్రెస్‌తోనే సొంతింటి కల సాకారం అవుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఆస్పల్లిగూడలో చిలకల సువర్ణ నూతనంగా నిర్మించుకున్న ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ చంద్రశేఖర్, నాయకులతో కలిసి హాజరయ్యారు. మాజీ ఎంపీటీసీలు చెన్నయ్య, అశోక్, సర్పంచులు శ్రీనివాస్‌గౌడ్, మహేందర్ గౌడ్, రవీందర్‌నాయక్, జంగయ్య, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

షాబాద్ : సీఎం రేవంత్‌రెడ్డి నిరుపేదలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో భరోసా ఇస్తున్నారని ఎమ్మెల్యే యాదయ్య అన్నారు. షాబాద్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో 33 మందికి కల్యాణలక్ష్మి, పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, సర్దార్‌నగర్ ఏఎంసీ చైర్మన్ పీసరి సురేందర్‌రెడ్డి, గుడిమల్కాపూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్‌లతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. తహసీల్దార్ అన్వర్, లీగల్‌సెల్ నాయకుడు పీసరి సతీష్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు చెన్నయ్య, అశోక్, మాజీ సర్పంచులు శ్రీనివాస్‌గౌడ్, మహేందర్ గౌడ్, రవీందర్‌నాయక్, జంగయ్య, వెంకటేష్, నాయకులు రాహుల్‌గుప్తా, ప్రభాకర్‌రెడ్డి, ఆంజనేయులుగౌడ్, సూర్య గౌడ్, మహేష్, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, కృష్ణారెడ్డి, గోరీశ్వర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్ : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదల సొంతిం టి కల సాకారమైందని పీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. పేదల ఆత్మగౌరవానికి ఇందిరమ్మ ఇళ్లు ప్రతీకగా నిలుస్తున్నాయన్నారు. మండలంలోని కర్కల్‌పహాడ్‌లో ఇళ్ల నిర్మాణానికి డీసీసీ ప్రధాన కార్యదర్శి నేనావత్ బీక్యనాయక్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు జవహర్‌లాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కో-ఆర్డినేటర్ విష్ణు, పంచాయతీ కార్యదర్శి జంగయ్యలతో కలిసి భూమిపూజ చేసి లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. జలాలుద్దీన్, శివరాజ్, తులసీ రామ్‌నాయక్, మల్లేశ్, తదితరులు ఉన్నారు.



కడ్తాల్ : భూమిపూజ చేస్తున్న శ్రీనివాస్‌గౌడ్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

క్రైం కార్నర్

టిప్పర్ ఢీకొనడంతో సైక్లిస్టు రెండు కాళ్లు విరిగిన వైనం

యాచారం, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): మూలమలుపు వద్ద సైకిలిస్టును టిప్పర్ ఢీకొట్టడంతో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డ ఘటన హైదరాబాద్ గ్రీన్‌ఫార్మాసిటీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆకులమైలారంలో శుక్రవారం చోటుచేసుకుంది. గండికోట యాదయ్య(56) గుట్టల్లో గ్రానైట్ రాళ్లు కొట్టడానికి సైకిల్‌పై వెళ్తుండగా గ్రామ సమీపంలో మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న టిప్పర్ వెనకచక్రాల కింద పడిపోయాడు. డ్రైవర్ గమనించకుండా వాహనం ముందుకు నడపడంతో రెండు కాళ్లు విరిగాయి. యాదయ్యను హస్తినాపురంలోని వెల్‌నెస్ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సైదులు తెలిపారు.

కులం పేరుతో దూషించిన వారిపై ఫిర్యాదు

కొత్తూరు, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): కులం పేరుతో దూషిస్తూ అవమానపర్చిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఓ వివాహితురాలు శుక్రవారం కొత్తూరు పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసుల కథనం ప్రకారం.. బి.సరిత(29) అనే దళిత మహిళ కొనేళ్ల క్రితం ముదిరాజ్ కులానికి చెందిన రాజును ప్రేమించి పెళ్లిచేసుకుని తన అత్తామామల దగ్గరే ఉంటూ కాపురం చేస్తుంది. ఈ క్రమంలో గురువారం తన భర్త తాత చనిపోయాడన్న విషయాన్ని తెలుసుకుని తన భర్త, అత్తామామతో కలిసి కొత్తూరులోని వారి ఇంటికి వెళ్లగా, తన భర్త సోదరితో పాటు ఇతరులు.. మీరు మాదిగ కులానికి చెందిన వారని, మా ఇంట్లోకి అడుగు పెట్టవద్దంటూ కులం పేరుతో దూషించారనే సరిత ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

లారీని వెనక నుంచి ఢీకొన్న స్కూల్ బస్సు

- ఐదుగురు విద్యార్థులకు స్వల్ప గాయాలు



నుజ్జునుజ్జయిన బస్సు ముందు భాగం

శంషాబాద్ రూరల్, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): స్కూల్ బస్సుకు పెను ప్రమాదం తప్పింది. శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని కూరగాయల మార్కెట్ ఫ్లైఓవర్‌పై సిద్ధాంతి నుంచి కిషన్‌గూడ వైపు వెళ్తున్న బస్సు (ట్రైమ్ పాఠశాల) ముందు వెళ్తున్న లారీని ఢీకొట్టింది. దాంతో డ్రైవర్ కాలు విరిగింది. ప్రమాద సమయంలో బస్సులో ఐదుగురు విద్యార్థులు ఉన్నారు. గమనించిన స్థానికులు స్వల్పంగా గాయపడిన డ్రైవర్, విద్యార్థులను అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆర్‌జీఐఏ పోలీసులు తెలిపారు.

బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం



ఆదిభట్ల : సదస్సులో మాట్లాడుతున్న మాణెమ్మ

యాచారం, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఐసీడీఎస్ అధికారి దేవరశెట్టి సరళ అన్నారు. బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం సందర్భంగా యాచారం ఉన్నత పాఠశాలలో వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. హైస్కూల్ హెచ్ఎం శ్రీదేవితో పాటు ఉపాధ్యాయినీలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లున్నారు.

మంచాల : బాల్యవివాహాలతో భవిష్యత్ అంధకారమవుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కల్పన అన్నారు. ఐసీడీఎస్ మంచాలలోని కేజీబీవీలో బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. వ్యాసరచన, పెయింటింగ్, రంగోళీ పోటీలు నిర్వహించి బహుమతులందజేశారు. ప్రిన్సిపాల్ శ్రీలత తదితరులున్నారు.

ఆదిభట్ల : బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని.. ఈ విషయంలో తల్లిదండ్రులు, విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మాణెమ్మ అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు ప్రభుత్వ పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యాస రచన, డ్రాయింగ్, రంగోళీ పోటీలు నిర్వహించారు. హెచ్ఎం సుధాకర్, డాక్టర్ మంజుల వాణి, టీచర్లు తదితరులున్నారు.

తలకొండపల్లి : విద్యార్థులు, యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సీడీపీవో శాంతిరేఖ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తిరుమల అన్నారు. రాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బాల్య వివాహాలు, డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులందజేశారు. హెచ్ఎం జంగయ్య, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

సైన్స్‌పై ఆసక్తి పెంచుకోవాలి



షాబాద్ : విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందిస్తున్న ఎంఈవో లక్ష్మణ్‌నాయక్, టీచర్లు

షాబాద్, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి పెంచుకోవాలని ఎంఈవో లక్ష్మణ్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీల్లో మండల పరిధిలోని వివిధ పాఠశాలల నుంచి 51 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మండలంలోని ఆరు స్కూళ్లకు చెందిన విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ కవిత, నిర్వాహకులు శేఖర్‌గౌడ్, జగదీష్ ఉన్నారు.

ఆమనగల్లు : జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆమనగల్లు పట్టణంలో మండల స్థాయి చెక్‌ముకి సైన్స్ టాలెంట్ టెస్టు నిర్వహించారు. పోటీల్లో మండల పరిధిలోని 12 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ శంకర్‌నాయక్, మండల విద్యాధికారి పాండు హాజరయ్యారు. పరీక్ష పత్రాలను ఆవిష్కరించి పోటీలు ప్రారంభించారు. నిర్వాహకులు మధుకర్, శ్రీనివాసులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆంజనేయులు, మల్లేశ్, భార్గవి, స్వాతి, వివేకా విద్యా భారతి పాఠశాల కరస్పాండెంట్ మొహ్మద్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. టెస్టులో ప్రభుత్వ పాఠశాల నుంచి మొదటి స్థానంలో ఆమనగల్లు బాలికల ఉన్నత పాఠశాల, ప్రైవేట్ పాఠశాల నుంచి మొదటి స్థానం అరబిందో, ద్వితీయ స్థానంలో లిటిల్ స్కాలర్ పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. వారిని అభినందించి సర్టిఫికెట్లు అందించారు.

మాడ్గుల : మండల కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి పోటీలు ముగిసాయి. పోటీలను ఎంఈవో సర్దార్‌నాయక్ ప్రారంభించారు. మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఇర్విన్ హెచ్ఎం పర్వతాలు, మాడ్గుల హెచ్ఎం సుదర్శన్, కేజీబీవీ ప్రత్యేకాధికారి రేఖ, సెయింట్ మేరీ హైస్కూల్ కరెస్పాండెంట్ బిజులు ఉన్నారు.

ధర్మమే గెలిచింది : సబితారెడ్డి



పీఏసీఎస్ చైర్మన్ పాండుయాదవ్‌ను సత్కరిస్తున్న సబితారెడ్డి

మహేశ్వరం, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): అధర్మంపై ధర్మం గెలిచిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయంగా మహేశ్వరం సొసైటీ చైర్మన్‌ను తొలగించేందుకు దొంగ జీవోలు తీసుకొచ్చినా న్యాయస్థానంలో నిలవలేదని మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. న్యాయస్థానం ఆదేశాలతో పీఏసీఎస్ చైర్మన్ పాండుయాదవ్ శుక్రవారం తిరిగి బాధ్యతలు చేపట్టారు. ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో కక్షపూరిత రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. ఈ సందర్భంగా పాండుయాదవ్‌ను శాలువాతో సత్కరించారు. వైస్‌చైర్మన్ డి.వెంకటేశ్వర్‌రెడ్డి, డైరెక్టర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కందుకూరు ప్యాక్స్ చైర్మన్‌గా చంద్రశేఖర్..

కందుకూరు, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): హైకోర్టు ఉత్తర్వుల మేరకు కందుకూరు పీఏసీఎస్ చైర్మన్‌గా డి.చంద్రశేఖర్ శుక్రవారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. పాలకవర్గ సభ్యులతో పాటు చంద్రశేఖర్‌ను ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సన్మానించారు. నాయకులు ఎస్.సురేందర్‌రెడ్డి, జి.లక్ష్మీనర్సింహారెడ్డి, మన్నె జయేందర్ ముదిరాజ్, రాజశేఖర్‌రెడ్డి, కాకి దశరథ, గోపాల్‌రెడ్డి, ఇందిర, సదానంద్‌గౌడ్, ప్రకాశ్‌రెడ్డి, యాదయ్య, దేవేందర్, దేవీలాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



బాధ్యతలు తీసుకుంటున్న చంద్రశేఖర్

యాచారం సొసైటీ చైర్మన్‌గా రాజేందర్‌రెడ్డి



బాధ్యతలు స్వీకరిస్తున్న రాజేందర్‌రెడ్డి

యాచారం, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): మండల సొసైటీ చైర్మన్‌గా గున్‌గల్‌కు చెందిన టి.రాజేందర్ రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. రెండు నెలల క్రితం బీఆర్ఎస్‌కు చెందిన సొసైటీ చైర్మన్లను డీసీసీబీ అధికారులు పదవి నుంచి తొలగించారు. దాంతో యాచారం సొసైటీ చైర్మన్ పదవిపై కొందరు కాంగ్రెస్ నాయకులు కన్నేసారు. నందివనపర్తి, చిన్నతూండ్లకు చెందిన డైరెక్టర్లు చైర్మన్ పదవి కోసం పోటీపడ్డారు. నిజాయితీగా రైతులకు సేవలందిస్తున్న తమను రాజకీయ ఒత్తిళ్ల కారణంగా చైర్మన్ పదవినుంచి తప్పించారని రాజేందర్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. విచారణ చేసి రాజేందర్‌రెడ్డిని చైర్మన్‌గా నియమించాలని కోర్టు ఆదేశించింది. ఈమేరకు ఉత్తర్వులు అందడంతో చైర్మన్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించారు.

భూ నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు

జాగృతి పోరాటం

(ఐదో పేజీ తరువాయి)

తెలిసిందన్నారు. రైతులకు నష్టపరిహారం పూర్తిస్థాయిలో అందేలా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానని ఆమె తెలిపారు. భూములు కోల్పోయిన రైతులకు పరిహారం ఒకేసారి ఇవ్వకపోవడంతో అవి పుట్నాలకు, పేలాలకు సరిపోని పరిస్థితి ఉందని అన్నారు. భూ నిర్వాసితులకు మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లించి, స్థానికంగా ఏర్పాటు చేసే కంపెనీల్లో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఈ సందర్భంగా కవిత రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో సూది లేదు.. దూది లేదు

జాగృతి జనంబాట కార్యక్రమంలో భాగంగా జిల్లాలో రెండు రోజులుగా పర్యటిస్తున్నాని, ఈ సమయంలో ఇక్కడి ప్రభుత్వ ఆసుపత్రులను పరిశీలిస్తే చాలా అధ్వానంగా ఉన్నాయన్నారు. దూది ఉంటే సూది లేదు.. సూది ఉంటే దూది లేని దుస్థితి నెలకొందన్నారు. ఎలిమినేడు గ్రామం హైదరాబాద్‌కు కూతవేటు దూరంలో ఉన్నా అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కొట్లాడేందుకు సిద్ధమన్నారు. కార్యక్రమంలో మంచిరెడ్డి విజయ్ కిరణ్‌రెడ్డి, పాండు రంగారెడ్డి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

వారి త్యాగం మరువలేనిది

తెలంగాణ ఉద్యమంలో మహేశ్వరం నియోజకవర్గ ఉద్యమకారుల త్యాగం మరువలేనిదని కల్వకుంట్ల కవిత అన్నారు. జాగృతి జనంబాటలో భాగంగా శుక్రవారం మహేశ్వరం గేటు సమీపంలోని ఉద్యమ కారుడు స్వర్గీయ సిరిపురం యాదయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదిహేనేళ్లుగా మహేశ్వరం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన ఎమ్మెల్యేలు, మంత్రులు చేసిన అభివృద్ధి ఏమీలేదన్నారు. రాజరాజేశ్వరాలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామనే హామీని పాలకులు విస్మరించారన్నారు. అనంతరం మహేశ్వరానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కర్నాటి మనోహర్ తనయుడు చంద్రకాంత్ తోపాటు పలువురు జాగృతిలో చేరారు. కార్యక్రమంలో జాగృతి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి, అందుగుల సత్యనారాయణ, పల్నాటి నరేష్ పాల్గొన్నారు.

కేటీఆర్‌పై కాంగ్రెస్‌ది కక్ష సాధింపు చర్య

- బీఆర్ఎస్ చేవెళ్ల మండలాధ్యక్షుడు ప్రభాకర్

చేవెళ్ల, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): తెలంగాణ అభివృద్ధికి పాటుపడిన నాయకుడు కేటీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టడం రాజకీయ కక్షసాధింపు చర్యేనని బీఆర్ఎస్ చేవెళ్ల మండలాధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం ఆయన చేవెళ్లలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ గర్వించదగ్గ నాయకుడు కేటీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. పరిపాలన చేతకాక, ఇచ్చిన హామీలను నెరవేర్చలేక మాజీ మంత్రి కేటీఆర్ మీద బురదజల్లడమే సీఎం రేవంత్‌రెడ్డి పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ని ఆకాశమంత ఎత్తుకు తీసుకెళ్లిన కేటీఆర్ మీద లేనిపోని కేసులు పెట్టి జైలుకు పంపాలని చూస్తే తెలంగాణ సమాజం తిరగబడుతుందన్నారు. ఫార్ములా ఈ రేస్ కేసు అనేది హైదరాబాద్ ఖ్యాతికోసమే తప్ప.. అందులో నాయ పైసా అవినీతి లేదని,త గవర్నర్ వ్యవస్థను వాడుకొని కక్ష తీర్చుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుచేటని ఆరోపించారు.

'అంగన్‌వాడీల నిర్వీర్యానికి ప్రభుత్వం కుట్ర'

మహేశ్వరం, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): ప్రీప్రైమరీ పేరుతో ప్రభుత్వం అంగన్‌వాడీ వ్యవస్తను రూపుమాపాలనే ఆలోచనను వెంటనే వెనక్కి తీసుకోవాలని సీఐటీయూ మండల కన్వీనర్ శేఖర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లె గ్రామంలో ప్రీప్రైమరీ స్కూల్‌ను ప్రారంభించడానికి విద్యాశాఖ అధికారులు చేసిన యత్నాలను అంగన్‌వాడీ టీచర్లు, సీఐటీయూ నాయకులు అడ్డుకున్నారు. ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేయడానికే ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. అంగన్‌వాడీ పిల్లలను ప్రీప్రైమరీ స్కూల్స్‌కు అనుసంధానం చేస్తే సీఐటీయూ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. వివిధ గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం



కేశంపేట : వేడుకలో మత్స్యకారులు

తలకొండపల్లి/కేశంపేట, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని దేవునిపడకల్ గ్రామంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గంగపుత్ర సంఘం అధ్యక్షుడు అంబటి రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మత్స్య కార్మికులు, గంగపుత్ర సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భీష్ముడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. కార్యక్రమానికి మాజీ సర్పంచ్ కాడేమోని శ్రీశైలం హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్య కారుల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు. నాయకులు అంబటి లక్ష్మయ్య, రమేశ్, కృష్ణయ్య, లింగయ్య, రవి, సత్తయ్య, ఇస్తారి, కృష్ణయ్య, అశోక్, వెంకటయ్య, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు. అలాగే ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని కేశంపేట మండలం కొత్తపేటలో నిర్వహించారు. మత్స్యకారుల సంఘం మండలాధ్యక్షుడు కె.జంగయ్య ఆధ్వర్యంలో గంగపుత్ర భవనంలో వేడుకలు నిర్వహించారు. మత్స్యకారులు సాంప్రదాయ దుస్తులు, వృత్తి సంబంధ వస్తువులతో హాజరయ్యారు. గంగపుత్ర బెస్త సంఘం నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ



ఇబ్రహీంపట్నం : పడిపూజలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి



షాబాద్ : కలశ పూజలో భక్తులు, నిర్వాహకులు

ఇబ్రహీంపట్నం, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): ఇబ్రహీంపట్నం టౌన్ అంబేడ్కర్ కాలనీలో శుక్రవారం మాజీ కౌన్సిలర్ ఈగల రాములు గురుస్వామి నిర్వహించిన అయ్యప్ప స్వామి 18వ మెట్టు మహా పడిపూజలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు. ఏఎంసీ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, బీవీ రమణ గురుస్వామి, చందర్‌నాయర్ గురుస్వామి పాల్గొన్నారు.

కందుకూరు : మండల కేంద్రానికి చెందిన గురుస్వామి రామకృష్ణచారి ఆధ్వర్యంలో 18వ మెట్టు మహా పడిపూజ నిర్వహించారు. టంకరి రాంరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన పూజకు కందుకూరుతో పాటు మండలంలోని వివిధ గ్రామాల అయ్యప్ప మాలధారణ భక్తులు, కడ్తాల్, మహేశ్వరం మండలాలలోని పలు గ్రామాలకు చెందిన స్వాములు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప స్వాములు, నాయకులు పాల్గొన్నారు.

ఆహ్వాన పత్రిక అందజేత


మాడ్గుల : మండలంలోని కోల్కులపల్లిలో ఈనెల 24న నిర్వహించే అయ్యప్ప స్వామి మహా పడిపూజకు హాజరుకావాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు ఆచారికి ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కాసుల వెంకటేశ్ ఆహ్వానం పలికారు. హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో ఆహ్వానపత్రిక అందచేశారు. కాగా, కోల్కులపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప దేవాలయానికి గతంలో రూ.8లక్షల విరాళం ఇస్తానని వెంకటేశ్ ప్రకటించగా.. రూ.3లక్షల 50వేల నగదు అందచేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

ఘనంగా కార్తీకమాస ముగింపు ఉత్సవాలు

కేశంపేట : కార్తీక మాస ముగింపు ఉత్సవాలను పురస్కరించుకొని కొత్తపేటలో పార్వతీ పరమేశ్వరుల పల్లకీసేవ ఘనంగా నిర్వహించారు. ఉత్సవ మూర్తులను గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు. చుక్క రాజు, పసుల బాలరాజు, నక్క వెంకయ్య, శ్రీనివాస్ తదితరులు పర్యవేక్షించారు.

ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

షాబాద్ : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని శ్రీకృష్ణ దేవాలయం చైర్మన్ తాళ్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శ్రీకృష్ణ మందిరం 9వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నాగర్‌గూడ సమీపంలో గల ఆలయంలో గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, కలశ పూజ నిర్వహించారు. గ్రామస్తులు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



మాడ్గుల : ఆచారికి ఆహ్వాన పత్రిక అందిస్తున్న వెంకటేశ్

విద్యార్థులు నైపుణ్యం పెంచుకోవాలి

ఇబ్రహీంపట్నం/మంచాల, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు నైపుణ్యం పెంచుకొని మంచి ఫలితాలు సాధించాలని బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్‌రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల పదో తరగతి విద్యార్థులకు బీఆర్ఆర్ ఆధ్వర్యంలో ఆల్ ఇన్ వన్ పుస్తకాలను పంపిణీ చేశారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం బాలికల ఉన్నత పాఠశాల, శేరిగూడ ఉన్నత పాఠశాలతో పాటు మంచాల మండలం ఆరుట్ల ప్రభుత్వ పాఠశాలకు చెందిన పదోతరగతి విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు.




ఇబ్రహీంపట్నం : పుస్తకాలు పంపిణీ చేస్తున్న రామ్‌రెడ్డి

ఎమ్మెల్యే చొరవతో రోడ్డు పనులు ప్రారంభం

కందుకూరు, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చొరవతో మండలంలోని కొలన్‌గూడ బీరప్ప గుడి నుంచి కొలన్‌గూడ గేటు వరకు శుక్రవారం రోడ్డు పనులను ప్రారంభించినట్లు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆదర్ల గణేష్, జి.బీరప్పలు తెలిపారు. కొన్నేళ్లుగా రోడ్డుపై వెళ్లాంటేనే ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారని, ఎమ్మెల్యే స్పందించి నిధులు మంజూరు చేశారని తెలిపారు. త్వరలో రోడ్డు పనులను పూర్తి చేయనున్నట్లు తెలిపారు. నాయకులు వెంకటేష్, నజీరుద్దీన్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో ఆర్థికంగా రాణించాలి



స్వయం ఉపాధి పథకాన్ని ప్రారంభిస్తున్న వెంకటేశ్

కడ్తాల్, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): యువత స్వయం ఉపాధి పథకాలతో ఆర్థికంగా రాణించాలని డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్ కోరారు. కడ్తాల మండలం కేంద్రంలో రాము ఏర్పాటు చేసుకున్న స్వయం ఉపాధి పథకాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు పాండు నాయక్, సురేశ్, దాసు, శ్యామ్‌సుందర్, నాగార్జున, సురేశ్, జగదీశ్‌గౌడ్, వీరేందర్, సాయి, రవి, సురేశ్, షఫీ, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

కేశంపేట, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని వేములనర్వ గ్రామానికి చెందిన వడ్ల శేఖర్(40) శుక్రవారం మృతిచెందారు. గ్రామంలో మెకానిక్ పనుల ద్వారా సేవలు అందించే ఆయన మృతిపట్ల మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి రూ.ఐదు వేల ఆర్థికసాయం అందించారు. అదేవిధంగా గ్రామానికి చెందిన గాండ్ల అశోక్‌కుమార్ రూ.5వేలు అందించారు.

కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

తలకొండపల్లి, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): గట్టిప్పలపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జయమ్మ వెంకటయ్యలు కోరారు. శుక్రవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి స్థానిక నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. గట్టిప్పలపల్లితో పాటు సమీప గ్రామాల్లో రైతులు పెద్దఎత్తున ధాన్యం పండించారని, కొనుగోలు కేంద్రం అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.